శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, భక్తులు

ఘనంగా బోయవాడ గణపతి శోభాయాత్ర

ధర్మారం,సెప్టెంబర్19: మండల కేంద్రంలోని పాతబస్టాండ్ బోయవాడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం శోభాయాత్ర ఘనంగా జరిగింది. గణేశ్ నవరాత్రోవాల్లో భాగంగా భారీ గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్టించి 12 రోజుల పాటు పూజలు చేశారు. గురువారం ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జనానికి ప్రత్యేక వాహనంలో శోభాయాత్రగా గోదావరికి తరలించారు. గణనాథునికి వీడ్కోలు పలికేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డీజే పాటలకు యువతులు, మహిళలు నృత్యాలతో హోరెత్తించారు. అనంతరం రాయపట్నం వద్ద గోదావరిలో లంబోధరుడి విగ్రహాన్ని భక్తులు నిమజ్జనం చేశారు.

వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

సీపీ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు

- రామగుండం సీపీ శ్రీనివాస్
- పెద్దపల్లిలో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 19 : ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలని రామగుండం సీపీ శ్రీనివాస్ సూచించారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా పెద్దపల్లిలో ముస్లింలు గురువారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సీపీ సందర్శించి బందోబస్తును పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని మతాల పెద్దలు సహకరించాలని కోరారు. జిల్లాలో గణేశ్ నిమజ్జనం విజయవంతం చేసిన పోలీసులను అభినందించారు.ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. సీపీని ముస్లిం మత పెద్దలు సన్మానించారు. డీసీపీ చేతన, డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ ఉన్నారు.

కోల్‌సిటీ, సెప్టెంబర్ 19: మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని మిలాద్-ఉన్-నబీ వేడుకలను గోదావరిఖనిలో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. తన్జిమ్ అహెలె సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మసీద్ నుంచి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త ఐకమత్యం, సోదరభావం, ధర్మమార్గంలో పయనం, జీవన విధానంపై చేసిన మార్గదర్శనం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని మహ్మద్ షహదత్ హుస్సేన్ పేర్కొన్నారు. కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హబీబ్, ఎండీ షరీఫ్, షేక్ హాజి అలీ, ఉమర్, గులాం సాబ్రి, మున్వర్, గౌస్ బేగ్, కలీం, సాబ్రి, మహ్మద్ రఫీక్, నజీముద్దీన్, వివిధ మసీదు కమిటీల బాధ్యులు పాల్గొన్నారు.

కళాశాలలో స్వచ్ఛతా హీ సేవ

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 18: గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి, వ్యర్థాలను ఏరివేశారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ రెహమాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీడి కనకయ్య, లైబ్రేరియన్ శంకరయ్య, సతీశ్, ప్రియదర్శిని, శైలజ, రమాదేవి, రామ్మూర్తి, రఫిక్, తదితరులు ఉన్నారు.

లాభాల వాటాపై టీబీజీకేఎస్ ఆందోళన

యైటింక్లయిన్ కాలనీ : మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి

రామగిరి : జీఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 19 : సింగరేణి బొగ్గు కార్మికుల కష్టార్జిత లాభాల వాటాను వెంటనే చెల్లించాలని టీబీజీకేఎస్ ఆందోళన బాట పట్టింది. గురువారం ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ఏరియా ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి హాజరై మాట్లాడారు. 2023-24 వార్షిక సంవత్సరంలో ఆరునెలలు గడుస్తున్నా యాజమాన్యం లాభాలు ప్రకటించి కార్మికులకు వాటా ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మిక కష్టార్జిత సొమ్ము నుంచి 35శాతం వాటా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంస్థలో పారిశ్రామిక సంబంధాలను కొనసాగిస్తూ సంస్థ అభివృద్ధే లక్ష్యంగా కార్మికుడు తమ రక్తాన్ని చెమటగా మార్చి పని చేస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి కార్మిక శ్రమను యాజమాన్యం గుర్తించకపోవడం అన్యాయమన్నారు. యాజమాన్యం ఈ నెల చివరి వరకు లాభాల వాటా ఇవ్వాలని కోరారు.

లాభాల వాటా చెల్లించాలి

రామగిరి సెప్టెంబర్ 19 :సింగరేణిలో కార్మికులకు రావాల్సిన లాభాల వాటా తక్షణం చెల్లించాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆర్జీ -3 జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.పర్సనల్ మేనేజర్ సుదర్శనం కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్ కేశవరావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంతరావు, పూలేటి రమేశ్, వీవీ గౌడ్, గట్టు శీను, పిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, జిటుకు శ్రీనివాస్, దాసరి మల్లేశ్, నాయకులు తిరుపతి, అశోక్, ప్రవీణ్, గండి శ్రీనివాస్, సందీప్, సదానందం, రవీందర్, సారయ్య, సంతోష్ పాల్గొన్నారు.

భూ సేకరణపై అధికారులు దృష్టి సారించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి: బుధవారంపేట భూసేకరణ వివరాలు అడుగుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్19: సింగరేణి కింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సింగరేణి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సింగరేణికి సంబంధించి బుధవారం పేటలో 88 ఎకరాలు భూసేకరణ చేసి అప్పగించాల్సిన ఉందన్నారు. అక్కడ భూ సేకరణకు సంబంధించి రికార్డుల అంశంలో సమస్యలు ఉన్నాయని తెలిపారు. బుధవారంపేటలో సర్వే నిర్వహించి సమస్యలను నెల వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఇక్కడ మంథని ఆర్డీవో హనుమా నాయక్, సింగరేణి, రెవెన్యూ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించాలి

పిల్లల ఎదుగుదలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పని తీరుపై కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి సమీక్షించారు. అంగన్‌వాడీ టీచర్లకు ఉదయం 9 నుంచి 12 గంటల మధ్య ప్రీస్కూల్ కరికులం, కరదీపిక, ప్రియదర్శిని పుస్తకాల ఆవశ్యకత ప్రాముఖ్యత తెలిసేలా సూపర్‌వైజర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాల తనిఖీ సమయంలో పిల్లలకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి మరమ్మతులు, అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరమ్మతులు, టాయిలెట్స్ నిర్మాణాలకు పంచాయతీరాజ్ ఈఈకి లెటర్ ఇవ్వాలన్నారు. అలాగే పోషణ్ మహా-24 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, సీడీపీవోలు కే కవిత, అలేఖ్య, పుష్పలత, పోషణ అభియాన్ జిల్లా కో -ఆర్డినేటర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకూ లాభాల వాటా చెల్లించాలి

రామగిరి, సెప్టెంబర్ 19: సింగరేణిలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకూ లాభాల వాటా చెల్లించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్జీ-3, ఏపీఏ ఏరియా జీఎం కార్యాలయాల ఎదుట గురువారం ధర్నా చేశారు. సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న అన్ని డిపార్ట్‌మెంట్ల కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియాలో అమలవుతున్న హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో కూడా వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ పండుగ సెలవులు, సర్వీస్ అలవెన్సులు అమలు చేయాలన్నారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రాజేందర్, రమేశ్, రాజయ్య, శ్రీనివాస్, లింగన్న, సత్తయ్య, కనకలక్ష్మి, రాధ, సరోజన, పద్మ, లక్ష్మీ, శ్యామల, మల్లమ్మ, సంపత్, బాబు, మొండయ్య, పోచం పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్19: వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ సూచించారు. చీకురాయి రోడ్, ఇస్లాంపుర, 18 వార్డులోని బండారికుంటలో పర్యటించారు. డెంగ్యూ పాజిటివ్ సోకిన వారి ఇళ్ల వద్ద దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. డెంగ్యూ వచ్చిన మూడు ఇళ్లల్లో ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నదని, ఒకరు కరీంనగర్ దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు ఏఎన్ఎంలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వార్డు కౌన్సిలర్ ఎరుకల కల్పన-రమేశ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పెద్దపల్లి, సెప్టెంబర్19: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరిలో ఎండాకు తెగులు ఆశించిందని, రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి సూచించారు. పెద్దపల్లి పట్టణం, హన్మంతునిపేట శివారులోని వరి పంటలను ఏడీఏ ఎం శ్రీనాథ్‌తో కలిసి డీఏవో గురువారం పరిశీలించారు. పంటల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పాల్గొన్నారు

ఓటరు అవగాహన సదస్సుకు వచ్చింది ఇద్దరే

సమావేశానికి హాజరైన ఇద్దరు నాయకులు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 19: ఓటరు జాబితా రూపకల్పనపై పెద్దపల్లి ఎంపీడీవో సమావేశ మందిరంలో గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమై 11 గంటలకు ముగియాల్సి ఉంది. అధికారుల ప్రచారలోపమో, సమాచారం చేరవేయడంలో వైఫల్యామో గాని సమావేశానికి కేవలం ఇద్దరు మాత్రమే వచ్చారు. మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో బొడ్డుల గంగయ్య, ఎంపీడీవో శ్రీధర్ హాజరు కాగా, బీజేపీ నుంచి పెద్దపల్లి రూరల్ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్‌యాదవ్, కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న తాండ్ర సదానందం వచ్చారు. ఆ తర్వాత ఎవరూ రాకపోడంతో 10.30 గంటల వరకు వేచి చూసి సమావేశం ముగిసినందని ఆర్డీవో ప్రకటించి అక్కడి నుంచి వెళిపోయారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 19: ఎన్టీపీసీ పోలీస్టేషన్ పరిధిలో 2023లో జరిగిన హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులకు గోదావరిఖని సీనియర్ సివిల్, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి బీ శ్రీనివాసులు ఐదేళ్ల జైలుశిక్ష విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు. వివరాలిలా ఉన్నాయి. ఆర్ఎఫ్‌సీఎల్ ఏరియా అయ్యప్పగుడి సమీపంలోని కల్లు పాకలో గంగానగర్‌కు చెందిన ఎస్‌కే సమీర్, సయ్యద్ వాజీద్ మద్యం తాగుతుండగా ఎల్కలపల్లిగేట్‌కు చెందిన కొయ్యడ వెంకన్నగౌడ్ మందలించఆడు. అతని వద్ద ఉన్న కత్తులను లాక్కొని తీవ్రంగా గాయపరిచారు. బాధితుడి కొడుకు ప్రభాకర్ ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ జీవన్ కేసు నమోదు చేశారు. ప్రస్తుత ఎస్ఐ సతీశ్ సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల రాములు ద్వారా కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితులకు జైలుశిక్షతో పాటు ఒకొక్కరికి రూ.3వేల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల జైలుశిక్ష ఉంటుందని వెల్లండించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్19: పెగడపల్లిలో సుముఖం నిర్మల ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, మాజీ ఎంపీటీసీ సుముఖం నిర్మలా మల్లారెడ్డి, బీఆర్ఎస్ వై మండల అధ్యక్షుడు నూనేటి కుమార్, నాయకులు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కూకట్ల నవీన్, అడ్డగుంట శంకర్, మల్యాల రవి, నేరెళ్ల రవి, పింగిళి సత్యనారాయణరెడ్డి, తొట్ల చింటు, రాజిరెడ్డి ఉన్నారు.

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 19: రేగడిమద్దికుంటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ అన్నెడి మహిపాల్ రెడ్డి ఇటీవల మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, నాయకులు నిశాంత్ రెడ్డి, నోముల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర కుమార్, రమేశ్, రవి ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

మంథని, సెప్టెంబర్19: ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానందం అన్నారు. మంథని బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి నియంత్రణకు ప్రభుత్వం ఎన్నోచర్యలు చేపడుతుందన్నారు. ఈ వ్యాధికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. ఈ వ్యాధిపై అనుమానాలు ఉన్న వారు టోల్ ఫ్రీ నంబర్ 1097 కి కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుమల్, తిరుపతి, నగేశ్, శ్రీదేవి, ల్యాబ్ టెక్నీషియన్ సుకుమార్ పాల్గొన్నారు.

కళాశాల సందర్శన

ధర్మారం,సెప్టెంబర్13: ధర్మారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం డీఐఈవో దాసరి కల్పన సందర్శించారు. గదుల్లోకి వెళ్లి తరగతుల నిర్వహణ, పాఠ్యాంశాల బోధనపై ఆరా శారు. విద్యార్థుల హాజరు, తదితర విషయాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పెంపునకు అధ్యాపకులు కృషి చేయాలని డీఐఈవో సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో పరీక్షల ఫలితాలు మెరుగ్గా రావాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గీతావాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాన్ని ప్రారంభించాలి

మంథని, సెప్టెంబర్19: మంథని మున్సిపల్ పరిధిలోని జేబీఎస్ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ , ప్రజాసంఘాల నాయకులు గురువారం భవనాన్ని పరిశీలించారు. నూతన భవనం దాదాపు 90 శాతం పూర్తి అయ్యిందన్నారు. ప్రహరీ, మరుగుదొడ్లు వంట గదితో పాటు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసి వెంటనే నూతన భవనాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నూతన భవనాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, లేనిపక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలుపుకొని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి నవీన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, బాబు, రవి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బందెల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Shanigarapu Nishika, D/o. Shanigarapu Ganesh, H.No: 4-15, Rudrangi, Rajanna Sircilla Dist. My Daughter Name is Changed as Shanigarapu Junia D/o. Shanigarapu Ganesh.
NTK-333470

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రైస్ మిల్లు సందర్శన

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 19: సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ విజిట్‌లో భాగంగా కాట్నపల్లిలోని రైస్ మిల్లును గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వడ్ల నుంచి బియ్యం తీసే ప్రక్రియను ఉపాధ్యాయులు, రైస్ మిల్లు యాజమాని మాడూరి సందీప్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ మాట్లాడారు. మనం తినే అన్నం ఎలా వస్తుందనే ప్రక్రియను విద్యార్థులకు ప్రత్యేక్షంగా చూపించడం కోసం విద్యార్థులను రైస్ మిల్లు సందర్శనకు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. పలు అంశాలపై విద్యార్థులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. కార్యక్రమలో పాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని, సెప్టెంబర్ 19: సింగరేణిలో పనిచేస్తున్న ఆఫ్‌లోడింగ్ ఏజెన్సీలో ఉపాధి అవకాశాల కోసం సింగరేణి ప్రభావిత నిరుద్యోగులకు ఉచితంగా అందజేస్తున్న ప్రాథమిక శిక్షణకు ధరఖాస్తులు కోరుతున్నట్లు సింగరేణి ఆర్జీ-1 అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఓసీపీలో వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్‌కు, ఇనిషియల్ మెడికల్ ఎగ్జామినేషన్‌పై ఉచిత శిక్షణను అందిస్తామన్నారు. ఈ నెల 30వ తేదీలోపు ఆర్జీ-1 జీవీటీసీలో ధరఖాస్తులు సమర్పించాలన్నారు. సింగరేణి ప్రభావిత, చుట్టు పక్క గ్రామాల నిరుద్యోగులు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అభ్యర్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత, వయస్సు 18నుంచి 35 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీలకు వయోపరిమితి ఉంటుందన్నారు. ఓసీపీ గనుల్లో పనిచేయడానికి హెవీ గూడ్స్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి మూడు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు.

ఆరోగ్య బీమా కల్పించాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్19: ఉద్యోగ భద్రత నిధి కనీస పెన్షన్ రూ. 5వేలు పెంచాలని, పెన్షన్‌దారులకు ఆరోగ్యబీమా కల్పించాలని కోరుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కందిశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో 40లక్షల మంది కార్మికులు ఉద్యోగం చేస్తున్నారన్నారు. వేతనం నుంచి 12 శాతం కార్మికులు, యాజమాన్యం 12 శాతం ప్రావిండెంట్ ఫండ్ వాటా చెల్లించినప్పటికీ ఉద్యోగ విరమణ తర్వాత కనీస పెన్షన్ రూ. వెయ్యి కూడా రావడం లేదని ఆవేదన చెందారు. పెన్షన్‌దారుకలకు ఆరోగ్యబీమా ఇవ్వాలని, లబ్ధిదారులకు ఈపీఎఫ్ రూ. 5వేలు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ నాయకులు చంటి గణపతి, యాదగిరి సత్తయ్య, నర్సయ్య, మల్లేశం, సతీశ్, సందీప్, శ్రీహరి, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సహకరించాలి

కమాన్‌పూర్, సెప్టెంబర్ 19: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపీవో భాస్కర్, నాయకులు రాజు, జంగపల్లి అజయ్, భాస్కరరావు, నల్లవెల్లి శంకర్, మచ్చగిరి రాము, రంగు సత్యనారాయణ, కొంతం శ్రీనివాస్, అరుణ్, అనవేన వేణు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్19: గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కూనారం హెచ్ ఈవో ఆరెల్లి లక్ష్మణ్ సూచించారు. వెన్నంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఈవో మాట్లాడుతూ మత్తు విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని, బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

మంథని, సెప్టెంబర్19: ఆన్‌లైన్ మోసాలు.. యాంటీ డ్రగ్స్, మహిళల భద్రతపై మంథని జడ్పీహెచ్ (బాలికలు)పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్‌చార్జి ఏఎస్ఐ మల్లన్న మాట్లాడారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303 923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాల బారిన పడితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. .కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహాలత, సురేష్, హెచ్ఎం సుమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మారం,సెప్టెంబర్19: నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి నర్సింహారెడ్డి మాట్లాడుతూ గంజాయి, కోకైన్,హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, లేని పక్షంలో వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైతే ఆలోచనలు పట్టుతప్పి అసాంఘిక కార్యక్రమాలైన అత్యాచారాలు, దోపిడీ, హింసకు పాల్పడి జైలు పాలై వారి జీవితాలను దుర్భరం చేసుకోకుండా జాగ్రత్తగా మెదలాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గీతా వాణి,జడ్పీ స్కూల్ హెచ్ఎం పినుమల్ల ఛాయాదేవి, హెల్త్ అసిస్టెంట్